క్లుప్తంగా

పింఛన్ల పంపిణీ



యాళ్లవానిగరువులో పింఛన్లు అందిస్తున్న ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు అర్బన్: వృద్ధులపై ఆదరణ చూపుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర ఎస్సీ కమిషన మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. మండలంలోని యాళ్లవానిగరువు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సక్కా ఇర్మియారాజు, పార్టీ నాయకులు నల్లి నాగరాజు, మరపట్ల ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్నా) తదితరులు పాల్గొన్నారు.

నేడు కాపునేస్తం ప్రారంభ కార్యక్రమం

నరసాపురం: నియోజకవర్గానికి సంబంధించి 4వవిడత కాపునేస్తం ప్రారంభ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం 2 గంటలకు నరసాపురం మండలం సీతారామపురం నార్త్ గ్రామంలో జేబీరా స్కూల్ వద్ద ఏర్పాటు చేశారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటనలో కోరారు. ఉదయం 10 గంటలకు ముదునూరి నిడదవోలులో జరిగే ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొంటారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా రోగులకు సేవలు

మొగల్తూరు: మండలంలోని మోడి గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ దినేష్ సుమారు 50 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అనంతరం అదే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, రూతుకృప,నీలిమ, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర ఎంపీడీఓగా పద్మజ



ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న పద్మజకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సహోద్యోగులు

పెనుమంట్ర: పెనుమంట్ర మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.పద్మజ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా పర్వాడ మండలం ఈఓపీఆర్డీగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆఫీసు సూపరింటెండెంట్ వి.పూర్ణబాబ్జి ఆమెకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ముందుగా ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి నివాసానికి వెళ్లి కలిసి అనంతరం బాధ్యతలు స్వీకరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, పెనుగొండ ఏఎంసీ ఛైర్‌పర్సన్ వెలగల వెంకటరమణలను ఎంపీడీఓ మర్యాదపూర్వకంగా కలిశారు.

బ్యాంకును విలీనం చేయవద్దని ఆందోళన

పెనుమంట్ర: నత్తారామేశ్వరం గ్రామంలోని యూనియన్ బ్యాంకును పెనుమంట్ర యూనియన్ బ్యాంకులో విలీనం చేసే ఆలోచనను బ్యాంకు ఉన్నతాధికారులు విరమించాలని కోరుతూ శుక్రవారం పలువురు బ్యాంకు ఖాతాదారులు బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేసి, బ్యాంకు మేనేజర్ విజయ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెలగల ధర్మారెడ్డి, ఎంపీటీసీ టిఎస్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

నేడు తీరప్రాంతంలో పరిశుభ్రత

మొగల్తూరు: తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా శనివారం కేపీ పాలెం, పేరుపాలెం తీరం వెంబడి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం శాస్త్రవేత్తలు శివయ్య బొర్రా, సూర్య దత్త సుధాకర్‌లు శుక్రవారం తెలిపారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వచ్ఛ సాగర్-సురక్షిత సాగర్ కార్యక్రమంలో భాగంగా తీరప్రాంతాన్ని పరిశుభ్రత చేసే కార్యక్రమాన్ని ఉదయం 7 గంటల నుంచి 9గంటల వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మత్స్యకార సంక్షేమ సమితి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు.

అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు

ఆకివీడు: గ్రామ దేవత శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారిని శుక్రవారం సూర్యకిరణాలు తాకాయి. మూలవిరాట్‌తో పాటు అమ్మవారి ప్రధాన విగ్రహాన్ని సూర్యకిరణాలు తాకాయి. శుక్రవారం అమావాస్య సందర్భంగా అన్ని దర్శించుకునేందుకు చిన్న భక్తులకు సూర్య కిరణాల తాకిడి తో ఆనందంలో మునిగిపోయారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గుడాల శ్రీహరి గోపాలరావు



యలమంచిలి: మేడపాడులో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు



పాలకొల్లు అర్బన్: భగ్గేశ్వరం గ్రామ కమిటీని అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. మేడపాడు, ఆర్యపేట గ్రామాలలో నూతనంగా మంజూరైన పింఛన్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్న ఘనత జగనన్న ప్రభుత్వానిదన్నారు. లంచాలకు, సిఫారసులకు తావులేకుండా పార్టీ విభేదాలు చూడకుండా అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచ్‌లు గంటా శాంతకుమారి, మేడిది విజయ జ్ఞానమణి పార్టీ నాయకులు గుర్రాల వెంకట్రావు, దొంగ విజయ్ కుమార్, గంధం సత్యకీర్తి, డేగల వెంకటేశ్వరరావు, ముద్దల శ్రీనివాస్, మానుకొండ సోమరాజు, కుక్కల సుబ్బారావు, కుక్కల ఆంజనేయులు, వర్ధనపు వెంకటేశ్వరరావు, కుక్కల సూరయ్య, కుక్కల సూరిబాబు, కుక్కల బాలచంద్రన్, కుసుమే సోని పాల్గొన్నారు.

భగ్గేశ్వరం గ్రామ వైఎస్సార్ సీపీ నూతన కమిటీ నియామకం

పాలకొల్లు అర్బన్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేయడానికి సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మునిసిపాల్టీలో విలీనమైన భగ్గేశ్వరం వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా పెచ్చెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శిగా మాజీ సర్పంచ్ శిద్దాని శివకోటయ్యతో పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను గోపి నియమించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శిద్దాని మహేష్‌కుమార్ ఆకస్మికంగా మరణించడంతో పార్టీ ఇన్‌చార్జ్ గుడాల గోపి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూతన కమిటీని ప్రత్యేకంగా అభినందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, భగ్గేశ్వరం గ్రామ కమిటీ నాయకులు జోగి శ్రీనివాసు, అందే అంకయ్య, అందే మార్కెండేయులు, కుక్కల శ్రీనివాస్, గంటా గోవింద్, బొక్కా కోటయ్య, జుత్తుగ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల అందజేత

సమయాన్ని సద్వినియోగం చేసుకుని విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పట్టణంలోని శ్రీ ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శ్రీ క్షీరపురి అన్నదాన సమాజం ఆధ్వర్యంలో శుక్రవారం రూ.లక్ష విలువైన యూనిఫాం, నోటు పుస్తకాలు గుడాల గోపి అందజేశారు. ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు అధ్యతన నిర్వహించిన కార్యక్రమంలో కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన 135 మంది విద్యార్థులకు ఒక్కొక్క జత రూ.600 విలువైన యూనిఫాం, అలాగే 600 నోటు పుస్తకాలు విద్యార్థులకు గోపి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, దెందులూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, శ్రీ క్షీరపురి అన్నదాన సమాజం చైర్మన్ మామిడి వెంకటేశ్వరరావు(బాబు), ట్రస్టీలు ఎ ఆళ్వార్, ముద్దాల దుర్గాలక్ష్మీ ప్రసన్న, శిడగం రమణ, గుండుబోయిన నాగేశ్వరరావు, వింజరపు శంకరాచార్యులు, సకిలే సుందరమ్మ పాల్గొన్నారు.

'థ్యాంక్యూ సీఎం సార్'



ఏలూరు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో తోటి విద్యార్థినులతో నిమ్మకాయల సాయి సింధుజ

యలమంచిలి: చిన్నప్పటి నుంచి ఉన్న డాక్టర్ కావాలన్న నా కోరిక ఈ రోజు తీరినందుకు చాలా ఆనందంగా ఉందని కొంతేరు గ్రామానికి చెందిన ఏలూరు మెడికల్ కాలేజీ విద్యార్థిని నిమ్మకాయల సాయి సింధుజ చెప్పారు. ఏలూరు మెడికల్ కళాశాలలో ఈ రోజు తరగతులు ప్రారంభమైన సందర్భంలో కళాశాలకు హాజరైన సింధుజ అక్కడి నుంచి మాట్లాడుతూ తన ఆనందాన్ని ఈ విధంగా వ్యక్తం చేసింది. మాది మధ్య తరగతి కుటుంబం. మా నాన్న తాతగారు రిటైర్డ్ లెక్చరర్, అమ్మ తాతగారు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు. నాన్న ఇంజనీర్, అమ్మ లాయర్. దీంతో డాక్టర్ కావాలన్నది నా కోరికే కాదు మా కుటుంబసభ్యులది కూడా. ఈ రోజు అది తీరింది. దీనికి ప్రధాన కారణమైన మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాను. థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ఆమె తన ఆనందాన్ని వ్యక్తపరిచింది.

ఘనంగా ఇంజినీరింగ్ దినోత్సవం



పాలకొల్లు సెంట్రల్: జీవీఎస్‌వీఆర్ మునిసిపల్ పాఠశాలలో ఇంజినీరింగ్ డే నిర్వహిస్తున్న దృశ్యం



పాలకొల్లు అర్బన్: మున్సిపల్ కమిషనర్ శేషాద్రిను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు సభ్యులు



పెనుగొండ: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజినీర్లను సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక జీవీఎస్‌వీఆర్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో ఇంజినీరింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్ మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశికళ, బొక్క భవానీ, బి.త్రిమూర్తులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డీఈ సాంబశివుడు, ఏఈ సతీష్ పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో

పాలకొల్లు అర్బన్: రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు ఆధ్వర్యంలో శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు మునిసిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మునిసిపల్ కమిషన్ బీవీఆర్ శేషాద్రి, డీఈ ఎం సాంబశివుడు, టిడ్కో ఏఈ టి వెంకట మణికంఠ, ఆర్‌అండ్‌బీ డీఈ బీవీ రమణ, రిటైర్డు ఇరిగేషన్ ఏఈ కేవీ తారకం తదితరులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనుమాక రామమోహన్‌రావు, క్లబ్ కార్యదర్శి రావాడ సతీష్, కోశాధికారి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, అసిస్టెంట్ గవర్నర్ యిమ్మిడి రాజేష్, మద్దాల వాసు, డా.ముచ్చర్ల సంజయ్ పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: మానవ జాతి అభివృద్ధిలో కీలక పాత్ర ఇంజినీర్లదేనని, అదేవిధంగా దేశాభివృద్ధిలోనూ వారు వెన్నెముకగా నిలిచారని పెనుగొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారుముఖం నాగబాబు అన్నారు. ఇంజినీర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పెనుగొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజినీర్లు టీసీ హెచ్‌వీ సత్యనారాయణ రెడ్డి, పీఆర్ ఏఈ ఎన్ ఏడుకొండలు, ఎలక్ట్రికల్ ఏడీఈ ఎం నిరంజన్‌బాబు, ఆదిరెడ్డి లక్ష్మీ సందీప్ లను విశ్వతేజ కళాశాలలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు గాజుల బులిపుల్లారావు, లక్ష్మణ్, కొమ్ముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో...

నరసాపురం రూరల్: మారుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతిక సృజనాత్మకను జోడించి నిత్య జీవితంలో జనావళికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు యువ ఇంజినీర్లు శ్రీకారం చుట్టాలని పంచాయతీరాజ్ డీఈ కెడీఆర్ స్వామి అన్నారు. శుక్రవారం ఇంజినీరింగ్ దినోత్సవాన్ని స్థానిక పంచాయతీరాజ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసాపురం పంచాయతీరాజ్ ఈఈ రమాకాంతరావు డీఈ లు కెడీఆర్ స్వామి, నరసింగరావులను ఘనంగా సత్కరించారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన



పోడూరు: సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు



ఆచంట: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను ప్రారంభిస్తున్న సర్పంచ్ సరోజినీ

పోడూరు: 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విజయవంతమయ్యేలా సర్పంచ్‌లు, ప్రభుత్వ సిబ్బంది కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు పిలుపునిచ్చారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జెడ్పీటీసీ పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్‌లు మాట్లాడుతూ పేద, సామాన్య ప్రజల పరిరక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎంపీడీఓ డి.సుహాసిని మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో వలంటీర్లు, ఆరోగ్యసిబ్బందితో ఇంటింటికీ ప్రజల ఆరోగ్యం పై సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలున్నవారికి ఈ నెల 30 నుంచి గ్రామ సచివాలయాల వద్ద నిర్వహించే ఆరోగ్య శిబిరాల్లో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని వివరించారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, సీహెచ్ఓ సత్యనారాయణ, డాక్టర్ శ్రీవాసవి, మండల కన్వీనర్ పిల్లి నాగన్న పాల్గొన్నారు.

ఆచంటలో...

పెనుగొండ: ప్రతీ పేదవాడి ఆరోగ్యం మెరుగుపర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్షను ప్రారంభించారని ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆచంటలో జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారు. తొమ్మిది రకాల ఆరోగ్య ఇబ్బందులకు సంబంధించి వివరాలు సేకరించి ఆరోగ్య సురక్ష యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఆరోగ్య శిబిరంలో వాధ్యులకు సంబంధించి వైద్యం, మందులు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అద్దాల పెద్దిరాజు, పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్ కుమార్, వేమన అప్పారావు, ఆరుపల్లి శ్రీను, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పౌష్టికాహారాన్ని అందించాలి



మొగల్తూరు: కాళీపట్నం పడమరలో పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు సీతామహాలక్ష్మి



పోడూరు: పెనుమదం గ్రామంలో పోషణ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మొగల్తూరు: గ్రామాల్లో అర్హులందరినీ గుర్తించి పౌష్టికాహారాన్ని అందించాలని కాళీపట్నం పడమర ఎంపీటీసీ సభ్యురాలు కవురు సీతామహాలక్ష్మి సూచించారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. మొగల్తూరు కొండావారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పలు రకాల పౌష్టికాహారాన్ని తయారు చేసి అందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, పుష్పరాజ్యం ,అంగన్‌వాడీ టీచర్ ఎం.స్వర్ణలత, టి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పోడూరు: విద్యార్థులు ప్రతీరోజూ తగిన పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని పెనుమదం జెడ్పీహైస్కూలు హెచ్ఎం సీహెచ్‌వి సురేష్‌బాబు అన్నారు. పెనుమదం జెడ్పీహైస్కూలులో శుక్రవారం ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్ ఇందిర అధ్యక్షతన 'పోషణ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార ప్రదర్శన, కిశోరబాలికలకు, గర్భిణీలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి, అంగన్‌వాడీ సిబ్బంది ఎం.అమ్మాజీ, పి.ఎస్తేరు, కె.అరుణ, ఉపాధ్యాయులు పీతల నళిని హైమ, కె.నాగరత్నం పాల్గొన్నారు.

దగ్గులూరులో..

పాలకొల్లు అర్బన్: అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, అలాగే చిన్నారులతో పోషక విలువలతో కూడి ఆహారాన్ని అందిస్తున్నట్లు సీడీపీవో సీహెచ్ ఇందిర అన్నారు. పాలకొల్లు మండలం దగ్గులూరులో శుక్రవారం పోషణ మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్ మంగ, స్కూల్ హెచ్ఎం కె శ్రీనివాస్, ఏఎస్ఎం మార్త, అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ దుర్గ, ఎం శ్రీదేవి పాల్గొన్నారు.

నరసాపురంలో...

నరసాపురం రూరల్: తల్లీబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తప్పనిసరి అని మోదుగ నాగమణి అన్నారు. శుక్రవారం నరసాపురం పట్టణంలోని 6వ వార్డు గంటాలమ్మ గుడి సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోవత్సవాలో భాగంగా పోషణమహా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.విజయకుమారి, సహాయకురాలు ఉగాది పాల్గొన్నారు.

సాగుదారులకు భూహక్కులు కల్పించేందుకు కృషి



మొగల్తూరు సొసైటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న చైర్మన్ రాంభాష్కరరావు

మొగల్తూరు: సాగుదారులకు భూమి హక్కులు కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని సొసైటీ చైర్మన్ మోటుపల్లి రాంభాష్కరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న దర్బరేవు భూములను సమస్యను పరిష్కరించి రైతుల నుంచి రూపాయి తీసుకోకుండా పట్టాలిచ్చారన్నారు. మొగల్తూరు మండలంలోని కాళీపట్నం జమీందారి భూముల సమస్యను పరిష్కరించాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజును కోరుతుండడంతో ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని తమ సమస్య కూడా పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డీ నమూనా భూములను రైతులకు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం ద్వారా మండలంలో సుమారు 12 వేల ఎకరాలు సాగు చేస్తున్న 8 వేల మంది రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రభుత్వ ప్రక్రియ పూర్తయితే ప్రతీ రైతు ఎకరాకు రూ.5 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. సమావేశంలో సొసైటీ డైరక్టర్‌లు రేవు విజయలక్ష్మి, బొడ్డుపల్లి సుబ్బారావు, రేవు రాంబాబు, కొత్తపల్లి గోవంద రాజు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు ఎమ్మార్పీఎస్ నిరసన

పాలకొల్లు సెంట్రల్: రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఎమ్మార్పీఎస్ సంఘ న్యాయవాదులు వచ్చి దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో న్యాయవాదులు సంపత్‌రావు, ప్రభాకరరావులు, సంఘ సభ్యులు పసుపులేటి చినబాబు, కె. వరదరాజులు, పి రమేష్, ఖండవల్లి లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శౌర్య జాగరణ యాత్ర కమిటీ ఎన్నిక



గుంపర్రులో సమావేశమైన విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ కార్యకర్తలు

యలమంచిలి: విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ నుంచి అక్టోబర్ 14 వరకు దేశ వ్యాప్తంగా జరిగే శౌర్య జాగరణ యాత్ర యలమంచిలి మండలంలో విజయవంతం చేయడానికి హిందువులంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని భజరంగదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల చంటి కోరారు. గుంపర్రు పంచాయతీ సుంకరపాలెంలోని గంగానమ్మ, మారమ్మ అమ్మవార్ల ఆలయంలో శుక్రవారం భజరంగదళ్ మండల అధ్యక్షులు దివి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శౌర్య జాగరణ యాత్ర నిర్వహణకు మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దివి ప్రకాష్ మాట్లాడుతూ ఈ యాత్ర అక్టోబర్ రెండున యలమంచిలి మండలంలో జరుగుతుందన్నారు. ఈ రథయాత్ర రూట్ మ్యాప్ తయారుచేశారు. ఈ రథయాత్ర ప్రముఖ్‌గా గుబ్బల బాబ్జి, నిధి ప్రముఖ్‌గా ఫణీంద్ర, విధి ప్రముఖ్‌గా పంజా ఫణి, కార్యక్రమ ప్రముఖ్‌గా దివి సతీష్, రోజువారీ ప్రముఖ్‌గా బోనం తాతాజీ, సురక్ష ప్రముఖ్‌గా చెరుకూరి శేషగిరి, రథ ప్రముఖ్‌గా జగదీష్, ప్రచార ప్రముఖ్‌గా దివి ప్రకాష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ తరఫున జడ్డు బదరీ పాల్గొన్నారు.

ఎస్పీ రవిప్రకాష్‌కు వినతి

సాక్షి, భీమవరం: అత్తిలి మండలం ఆరవల్లిలో మత ప్రచారం చేస్తున్న వారిపై దాడిచేసిన నిందితులను అరెస్టు చేసి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ జిల్లాసభ్యుడు చీకటిమల్లి మంగరాజు ఎస్పీ యు.రవిప్రకాష్‌ను కోరారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రవిప్రకాష్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

పల్లెల అభివృద్ధి కోసం సమన్వయం అవసరం

ఆకివీడు: పల్లెల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేద్దామని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కఠారి జయలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఎంపీపీ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యల్ని ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు చర్చించి నిధుల వెసులుబాటును బట్టి ప్రాధాన్యతా క్రమంలో పనులు పూర్తి చేయాలన్నారు. ఎంపీపీ జయలక్ష్మీ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రతీ ప్రజా ప్రతినిధి తన బాధ్యతగా చేయించుకోవాలన్నారు. ఎంపీడీఓ కందుల వాణీ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఉన్న సిబ్బందితో ఆయా ప్రజా ప్రతినిధులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వ్యవసాయాధికారిణి ప్రియాంక మాట్లాడుతూ మండలంలోని ఈ-క్రాప్ వేగంగా సాగుతుందని పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పార్వతి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన పనులకు పైపులు ఆయా గ్రామాలకు వచ్చాయని చెప్పారు. విద్యుత్ ఏఈ మాట్లాడుతూ మండలంలో రెండు సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి అయిందని చెప్పారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని చెప్పారు. ఆర్‌అండ్‌బీ జేఈ శ్రీహరి మాట్లాడుతూ మండలంలో సుమారు రూ. 100 కోట్ల మేర రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. హౌసింగ్ ఏఈ భాస్కరరాజు మాట్లాడుతూ మంజూరైన గృహాల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు సైదాల సూర్యనారాయణ, కిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.